# పీఎం సూర్యఘర్‌ను వినియోగించుకోవాలి

- ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఏలూరు జిల్లా కన్వీనర్ ఎల్.ఎస్. భాస్కరరావు, టి.అప్పారావు
- తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాల సదుపాయం



**మండవల్లి,డిసెంబర్ 15(ఆంధ్రప్రభ):** నియోజకవర్గం లో గృహాలకు సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన (పీఎంఎస్ఎమ్ బివై)గుంటకై అమలుకు ఏపీ విద్యుత్ సంస్థ విస్తృత చర్యలు తీసుకుంటోంది. ఈ నెల మార్చి నుంచి ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. సౌర విద్యుదుత్పత్తి వ్యవస్థను గృహ వినియోగదారులకు రాయితీతో ఇళ్లి పైకప్పులపై ఏర్పాటు చేయడానికి ముమ్మర కసరత్తు చేస్తోంది. దీనివల్ల ప్రతి నెలా విద్యుత్తు బిల్లు ఆదా కానుంది. పిఎం సూర్యఘర్ యోజన పథకం ద్వారా రాయితీపై తక్కువ వడ్డీతో సోలార్ రూఫ్ టాఫ్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లు తగ్గించు కోవడంతో పాటు, పర్యావ రణ కాలుష్యం తగ్గించుటకు ప్రజలు ముందుకు రావాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఏలూరు జిల్లా కన్వీనర్లు ఎల్.ఎస్. భాస్కరరావు, టి. అప్పారావులు అన్నారు. భాస్కరరావు తన ఇంటిపైన ప్రధానమంత్రి సూర్యఘర్ (సోలార్ రూఫ్ టాఫ్) యోజన పథకంద్వారా ఆదివారం సోలార్ పేనళ్లు అమర్చారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ నానాటికి అంతరించి పోతున్న ఇంధన వనరులకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వా లు తీసుకువచ్చే మెరుగైన వనరులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని, కాలుష్య రహిత సమాజాన్ని అందించడంలో ముందుం డాలని, సామాజిక బాధ్య తగా తీసుకొని అమలు జరపాలన్నారు. అప్పుడే మెరుగైన కాలుష్యరహిత సమాజాన్ని నిర్మించగలం అన్నారు. పేదల గృహాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగాను, ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సూర్య ఘర్ యోజన పథకం ప్రజలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకం కింద ను మారు రూ.78000 వరకు సబ్సిడీ( రాయితీ) రావడం తో పాటు, మిగులు విద్యుత్తును విక్రయించు (అమ్ము) కోవచ్చన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ ఎనర్జీ కి (గ్రీన్ ఎనర్జీకి) ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ పథకం ఏర్పాటుకు మండవల్లి ఇండియన్ బ్యాంక్ ద్వారా రూ. 2 లక్షలు, 7 శాతం వడ్డీ రేటుతో రుణం తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని బ్యాంకులు రుణం మంజూరు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పథకంలో ప్రతి ఇంటి నుండి ఉత్పత్తయ్యే సోలార్ విద్యుత్తును గృహ అవసరాలకు సరిపోను, మిగిలిన కరెంటును గ్రిడ్డుకు అను సంధానం చేస్తారు. పగటిపూట ఉత్పత్తి అయ్యే విద్యుత్తును గ్రిడ్డుకు పంపి, రాత్రి సమయంలో వాడుకునే వెసులు బాటును విద్యుత్ డిపార్ట్మెంట్ స్మార్ట్ మీటర్ల ను ఏర్పాటు చేస్తారు. 2029 నాటికి 10 లక్షల ఇళ్లకు రూఫ్ టాఫ్ సోలార్ ప్యానెళ్ళ అమర్చే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యచరణ రూపొందించింద న్నారు. రూఫ్ టాఫ్ ఏర్పాటును ప్రోత్సహించిన ఎలక్ట్రికల్ ఏఈ జి. రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ ఎం.సత్య నారాయణ, లైన్మెన్ హరికి, అడిగిన వెంటనే రుణం మం జూరు చేసిన ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కె. జ్యోతి ప్రసాద్, వారి సిబ్బందికి, ప్లాంట్ ఇన్స్టాల్ చేసిన సిటిజన్ సోలార్ ఎంటర్ప్రైజెస్ భాస్కరరావుకు అభినందనలు తెలిపారు.

# మెట్టగూడెంలో ఇల్లు దగ్ధం బాధితులకు జనసైనికుల సహాయం



**పోలవరం,డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ):** పోలవరం మండలం చేగొండపల్లి పంచాయతీ మెట్టగూడెంలో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో తాటాకు ఇల్లు దగ్ధమైంది. సంఘటనా ప్రాంతానికి చేరుకుని భాదిత నిరాశ్రయులు కలుం సారయ్య కుటుంబాన్ని పరామర్శించిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు గునపర్తి వీర వెంకట సత్యన్నారాయ(చిన్ని). తహశీల్దారుతో మాట్లాడి వారికి ప్రభుత్వం నుండి వచ్చే సహాయమందించడానికి కృషి చేస్తానన్నారు.భాదిత కుటుంబానికి జనసేన అండగా ఉంటుందన్నారు. బాధితుడు సారయ్యకు తక్షణ సహాయంగా 6 వేల రూపాయలను జనసేన తరపున భాదితులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రామప్రసాద్, కురసం రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి చీకట్ల సాయికృష్ణమూర్తి, మల్లీడి సునీల్ కుమార్, కొక్కెర సత్తిబాబు, పాయం వెంకటసాయి, నూనె వెంకటంత్నం, చిప్పాడ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి



**పాలకోడేరు, డిసెంబర్ 15(ఆంధ్రప్రభ):** భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆశయ సాధనలో మనమంతా భాగస్వాములు కావాలని శరీర అవయవ దాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు గూడూరు సీతా మహాలక్ష్మి పిలుపునిచ్చారు. శృంగ వృక్షం ఆర్య వై శ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు 73 వ వర్ధంతి సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఎంత మంది బ్రతిమాలి నా రాష్ట్ర సాధన కోసం చేస్తున్న నిరాహార దీక్షనుంచి రాజీ పడలేదన్నారు.ఆయన ఆశయ సాధనలో మనమంతా సమాజం కోసం మనవంతు కృషి చేయాలని కోరారు.రక్త దానం చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడ వచ్చునన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు బ్రెయిన్ డెడ్ అయితే శరీర అవయవాలను ను దానం చేసి కొంత మంది ప్రాణాలను కాపాడుట ద్వారా పునర్జన్మ పొంద వచ్చునన్నారు. అలాగే నేత్ర దానం ద్వారా అంధులకు చూపు నివ్వ వచ్చునన్నారు. చనిపోయి నప్పుడు పార్థివ దేహాన్ని దానం చేస్తే, మెడికల్ కాలేజి విద్యార్థులకు వక పాఠం అవుతామన్నారు.తద్వారా వైద్య శాలో ఎన్నో కొత్త కొత్త ఆవిష్కరణలకు మనమే నాంది అవుతామన్నారు. తొలుత పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి, కొద్దిసేపు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం హై స్కూల్ విద్యార్థులకు నిర్వహిం చిన చిత్రలేఖనం, వ్యాస రచన, వకృత్వ పోటీలు లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. బహు జన కులాల నాయకుడు చింతపల్లి గురుప్రసాద్, సంఘం ఉపాధ్యక్షుడు కూర్మాల పూర్ణా రావు, ప్రధాన కార్య దర్శి సోము రామకృష్ణ కోశాధికారి ఆత్యం వాసు, కూర్మాల నారాయణ రావు,కాశీ, దుర్గాభవాని, కన్యక, శ్రీరా మ చంద్రగుప్త, కుసుమగుప్త , గ్రంధి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాలకు పాలక వర్గాలు

- కూటమి పార్టీల సమన్వయంతో ప్రశాంతం ఏకగ్రీవం



**కొయ్యలగూడెం,డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ):** దాదాపు ఐదున్నరేళ్ళ రైతుల నిరీక్షణ అనంతరం ఎట్టకేలకు కూటమి ప్రభుత్వ చొరవతో సాగునీటి సంఘాల పాలకవర్గాలు కొలువుదీరాయి.జలవనరుల శాఖ అప్ లాండ్ సబ్ డివిజన్ పరిధిలోని కొయ్యల గూడెం మండలంలోని చెరువుల నీటి సంఘాల ఎన్నికలు కూటమి పార్టీల నాయకుల సమన్వయం,సమిష్టి కృషితో శనివారం ప్రశాంతంగా జరిగి,ఏకగ్రీవం అయ్యాయి.బంధకట్టు సెక్షన్ పరిధిలో మొత్తం 11 నీటి సంఘాలకు గాను 7 చోట్ల తెదేపా,3 చోట్ల జనసేన,ఒక్క స్థానాన్ని బిజెపి మద్దతుదారులు కైవసం చేసుకున్నారు.సరిపల్లి పరిధిలోని హుకుంపేట చెరువు(బందకట్టు)అధ్యక్షుడిగా కనుమూరి సీతారామరాజు, ఉపాధ్యక్షుడిగా పారేపల్లి వీరా స్వామి,రాజ వరం ఎర్రకాలువ జలాశయం కుడి కాలువ అధ్యక్షునిగా వాడపల్లి రాధాకృష్ణ ఉపాధ్యక్షుడిగా నేలపోలు సత్యనారా యణ, అన్నప్ప చెరువుకు చేబోలు వెంకట రాంబాబు, యండపల్లి గంగరాజు,పెద్ద చెరువు తోలేటి నరసింహ మూర్తి,సొంతెం సురేష్ బాబు,కన్నాపురంలోని వడిశెలవాని చెరువుకు గెడా రామ్మోహన్ రావు,గెడా రమేష్,పరిం పూడి (కొయ్యల గూడెం)పరిధిలోని నూతికుంట చెరువుకు తోట రామకృష్ణారావు, తోట సత్యనారా యణ,రాజు చెరువుకు యాతం సత్యనారాయణ,తిగిరిపల్లి భారతి, భీముడు చెరువుకు యనమదల అచ్యుత రామయ్య,కోన నాగేశ్వర రావు,అంకాల చెరువుకు మాటూరి కృష్ణ నాగ వరప్రసాద్, యర్రమల్ల శ్రీను,వేదాంతపురంలోని బోలు చెరువుకు గేలం అప్పారావు,పారేపల్లి వీరవెంకట సత్యనారాయణ,ఎర్ర చెరువు నీటి సంఘానికి అప్పన సత్యనారాయణ, గోళ్ళ దుర్గారావులు అధ్యక్ష,ఉపాధ్యక్షు లుగా ఎన్నికైనట్లు తహశీల్దార్ కె.చెల్లన్న దొర తెలిపారు. అయితే స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముందుచూపు, కూటమి పార్టీల నాయకులు సమన్వ యంతో పాలకవర్గాలు ఏకగ్రీవం అయ్యాయని చెప్పొచ్చు.ఈ ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవం కావడంలో తెదేపా,జనసేన మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్,తోట రవి, పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్,జ్యేష్ఠ రామకృష్ణ లు కీలకంగా వ్యవహరించారు.నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను నాయకులు అభినందించారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఫోన్లో నాయకులను అభినందించి,విజయం సాధించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## మాలల మహాగర్జనకు తరలిన మాలలు

ప్రభ న్యూస్ పోలవరం

పోలవరం నుండి హలో మాల చలో గుంటూరు పిలుపుతో గుంటూరులో జరుగుతున్న మాలల మహాగర్జనకు రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శి సొబ్బన మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. సొబ్బన మోహన్ మాట్లాడుతూ వర్గీకరణ పేరుతో దళితులను రాజ్యాధికారానికి దూరం చేస్తున్న కుట్రగా అభివర్ణించారు.

వర్గీకరణ వ్యతిరేకంగా చేపట్టు ఉద్యమానికి ప్రతి కుటుంబం సంఘీభావం తెలిపి ఈ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దళితులను విడదీయుట ద్వారా సామాజికంగా, ఆర్థికంగా పరిపాలనలో భాగస్వామ్యం కాకుండా చేస్తున్నారని వివరించారు.

## మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్‌లను అభినందించిన మాజీ ఎమ్మెల్యే



**నరసాపురం ,డిసెంబర్ 15 (ఆంధ్రప్రభ):** నరసాపురం నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో నూతనంగా ఎన్నికైన మత్యకార సొసైటీ ప్రెసిడెంట్ లను మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అభినందించారు. ఎంపికైన ప్రెసిడెంట్లు ఆదివారం ఆయన నివాసం వద్ద కు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు సొసైటీ లుగా ఏర్పడి ప్రభుత్వ ప్రోత్సాహం ను అందుకోవాలని సూచిం చారు. కూటమి ప్రభుత్వం ద్వారా మత్స్య కారులకు మేలు జరుగుతుందని తెలిపారు. మాధవన యుడును కలిసిన వారిలో కేపి పాలెం మత్యకార సొసైటీ ప్రెసిడెంట్ బొడ్డు నారాయణ మూర్తి, మోళ్ళ పర్రు మత్య కార సొసైటీ ప్రెసిడెం ట్ అంద్రాజు శ్రీనివాస్, కాళీపట్నం సౌత్ మత్యకార సొసైటీ ప్రెసిడెంట్ అంద్రాజు సుబ్బరాజు లు ఉన్నారు. వీరంతా ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. నరసా పురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు నూతన ప్రెసిడెంట్ లకు పూలదండలు వేసి అభినందించారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు. రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 డిసెంబరు, 2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942511416 | తిరుమల | తండ్రి తిరుమల | 7-25-20/3, ఇంటి నెంబరు-86, వీధి నెం-1, తాడేపల్లిగూడెం, మహాలక్ష్మినగర్, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్- 534101 | 08-05-2024 | 65,130.02 |

**వేలం తేది : 30 డిసెంబరు, 2024 న మ॥ 03.00 గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్